www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
14-05-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 130
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## తాగునీటి బోరు మోటార్ మరమ్మతు!




3

## పైప్‌లైన్ గుంతను పూడ్చిన గ్రామపంచాయతీ పాలకవర్గం




2




# అండదండలు ఎవరివి!?

- తెల్లాపూర్ డివిజన్ టౌన్ ప్లానింగ్‌లో మళ్లీ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై చర్చ
- ఎన్ని ఆరోపణలు వచ్చినా అదే విభాగంలో కొనసాగుతున్న సిబ్బంది
- అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు
- అధికారిక వ్యవస్థను పక్కన పెట్టి వ్యవహారాలు నడుస్తున్నాయా..?
- పర్మిషన్ వ్యవహారాలపై తీవ్ర చర్చ

## ఆరోపణలు ఎన్నో.. చర్యలు శూన్యం

రామచంద్రపురం, మే 13 (సిరిన్యూస్): తెల్లాపూర్ డివిజన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో మున్సిపాలిటీగా ఉన్న సమయంలో వీరిపై అనేక ఆరోపణలు రావడంతో జిల్లా స్థాయి అధికారి కొందరిని ఇతర విభాగాలకు బదిలీ చేసినప్పటికీ, తమ పలుకుబడితో మళ్లీ టౌన్ ప్లానింగ్ విభాగంలోనే కొనసాగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ఆరోపణలు వచ్చినా వీరు ఎందుకు అదే విభాగంలో కొనసాగుతున్నారు..? అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? అన్న ప్రశ్నలు ఇప్పుడు కార్యాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. కొందరు ప్రభావశీలుల అండదండలతోనే వీరు వ్యవస్థలో కొనసాగుతున్నారన్న చర్చ కూడా జరుగుతోంది.




5

(రేపటి సంచికలో మరో కథనం...)

# పట్టా భూమి తిప్పల బాట

- పని కావాలంటే సమర్పించుకోవాల్సిందే!?
- జిన్నారం రెవిన్యూ ఆఫీసులో బరితెగింపు
- నిబంధనలు గాలికి వసూళ్లే లక్ష్యం
- సామాన్యులకు తప్పని తిప్పలు
- అసిస్టెంట్ అవతారంలో అవినీతి తిమింగలం!?
- రెవిన్యూ కార్యాలయంలో ఉమా రాజ్యమా?
- ప్రజల పాలిట యముడు వసూళ్లలో మొనగాడు
- ప్రజల గోడు పట్టదు తన మాట నెగ్గాల్సిందే
- జిన్నారం రెవిన్యూలో ఏసీబీ నిఘా కరువు!?
- బాధితులు కాళ్ళు అరిగేలా తిరుగుతున్న
- కనికరించని అధికారులు
- చివరకు కలెక్టరేట్ మెట్లు ఎక్కిన కదలని ఫైళ్ళు



2

- మెదక్‌లో శిశు అక్రమ అమ్మకాల ముఠా గుట్టురట్టు
- పుట్టిన నాలుగు రోజుల పాపను రూ.3 లక్షలకు విక్రయం చేసిన తల్లిదండ్రులు
- మధ్యవర్తులుగా పనిచేసిన మహిళలు, కార్మికుల ముఠా అరెస్ట్
- 10 మంది నిందితుల్లో 9 మంది జైలుకు... ప్రధాన నిందితుడు పరారీ

# పసికందులపై ధర కట్టిన దారుణం!

4



రామాయంపేట మున్సిపాలిటీలో

# నిధుల గోల్‌మాల్

-మున్సిపల్ కమిషనర్, మేనేజర్, అకౌంటెంట్‌ల హస్తం?

- ఏడాదిలో ఒక కోటి 65 లక్షలు. మూడు నెలల్లో 30 లక్షలు.
- తప్పుడు బిల్లులతో నిధులు డ్రా చేసినట్లు చైర్‌పర్సన్ ఆరోపణ
- అధికారులపై విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

3



# పట్టా భూమి తిప్పల బాట

- పని కావాలంటే సమర్పించుకోవాల్సిందే!?
- జిన్నారం రెవిన్యూ ఆఫీసులో బరితెగింపు
- నిబంధనలు గాలికి వసూళ్లే లక్ష్యం
- సామాన్యులకు తప్పని తిప్పలు
- అసిస్టెంట్ అవతారంలో అవినీతి తిమింగలం!?
- రెవిన్యూ కార్యాలయంలో ఉమా రాజ్యమా?
- ప్రజల పాలిట యముడు వసూళ్లలో మొనగాడు
- ప్రజల గోడు పట్టదు తన మాట నెగ్గాల్సిందే
- జిన్నారం రెవిన్యూ లో ఏసీబీ నిఘా కరువు!?
- బాధితులు కాళ్ళు అరిగేలా తిరుగుతున్న
- కనికరించని అధికారులు
- చివరకు కలెక్టరేట్ మెట్ల ఎక్కిన కదలని ఫైళ్ళు



**జిన్నారం మే 13 సిరి న్యూస్** జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన కలివేముల వెంకటేష్ అనే రైతు తన భూమికి సంబంధించిన సర్వే నంబర్ 429 లో 2 ఎకరాల భూమి ఉండగా, ఇందులోని 14 గంటల భూమి రికార్డుల్లో వేరొకరి పేరు (కాసాల సంగీత ) నమోదయిందని బాధితుడు వెంకటేష్ అన్నారు. జిన్నారం తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించగా జిన్నారం ఎమ్మార్వో దేవదాస్ కు, రైతు తన రైటింగ్లో లెటర్ రాసి ఇవ్వగా భూమిని సరి చేస్తానని తెలపడంతో రైతు వెళ్లిపోయాడు. ఇలా ప్రతిరోజు జిన్నారం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి అధికారిని కలవగా రేపు, లేదా ఎల్లుండి, నీ పని కంప్లీట్ చేస్తామని చెప్పడంతో రైతు మళ్లీ తిరిగి ఇంటికి వెళ్ళిపోయాడు. ఇలా నెలలు గడుస్తున్నా గాని ఫైళ్ళు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు గా, ఆ మాదిరిగా రెవిన్యూ ఆఫీసులో ఫైళ్ళు మూలుగుతున్నాయి. తహసిల్దారుని కలుస్తే జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ కు చెప్పిన అతని కలువు, అని చెప్పడంతో పలుమార్లు, కాళ్లు అరిగేలా తిరిగిన పట్టించుకోని జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్,

### జిన్నారం రెవెన్యూ నిర్లక్ష్యం... సంగారెడ్డి ఆర్ డి ఓ ఆఫీస్ బాట పట్టిన బాధితులు

జిన్నారం రెవిన్యూలో ఆగని జాప్యం, ఆర్డీవో కార్యాలయానికి క్యూ కట్టిన భూ బాధితులు. జిన్నారం ఎమ్మార్వో గా ఉన్న దేవదాస్ ఎలాంటి భూభారతి కి సంబంధించిన ఫైళ్ళు పట్టించుకోవడం లేదు అంటూ బాధితులు ఆర్డిఓ ముందు మొరపెట్టుకున్నారు. సర్వే నంబర్ల సవరణ, పట్టా మార్పిడి వంటి పనుల కోసం నెలల తరబడి తిరుగుతున్న ఫలితం లేకపోవడంతో మీ దగ్గరికి వచ్చాము సార్ అంటూ గోడు వెళ్ళబోసుకున్నారు. జిన్నారం కార్యాలయంలో ఉన్న జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ వంటి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భూ బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.

### జిన్నారం అధికారుల నిర్లక్ష్యం.. నేరుగా కలెక్టర్ గడప తొక్కిన రైతు

విఫలమైన స్థానిక వ్యవస్థ జిన్నారం తహసిల్దార్ కార్యాలయంలో తమ భూమికి సంబంధించిన సర్వే నంబర్ లో ఉన్న గుంటల భూమి డబల్ రావడంతో నెలలు తరబడి తిరిగిన అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో నేరుగా కలెక్టర్ కు కలసి తెలియజేయడం జరిగింది. తక్షణ స్పందన రైతు గోడు విన్న కలెక్టర్ సదరు ఫైల్ పై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిన్నారం తాసిల్దార్ను ఆదేశించారు.

## అనుమానంతో కట్టుకున్న భార్యను హత్యకు కుట్ర


- గొడ్డలితే భార్య కాలును నరి కేసిన భర్త
- అమీర్‌పేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరమణి
- చౌటకూరు మండలం గంగోజిపేటలో ఘటన
- నిందితుడి అరెస్టు, రిమాండ్

జోగిపేట, మే 13, (సిరి న్యూస్)ః అనుమానంతో తన భార్య కాలును కట్టుకున్న భర్తయే నరికివేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం గంగోజిపేట గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 25 ఏళ్ల క్రితం గంజోజిపేట గ్రామానికి చెందిన కుమ్మరి దుర్గయ్య, వీరమణిలకు వివాహం జరిగింది. దుర్గయ్య హమాలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చాలా కాలంగా దుర్గయ్యకు తన భార్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానం పీడిస్తుంది. అవకాశం కోసం ఎదురు చూస్తున్న ఆయన ఈనెల 12వ తేది అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఇంట్లో నిద్రిస్తున్న విషయం గమనించి ఎలాగైనా ఈ రోజు చంపేయాలని నిర్ణయించుకొని ఇంట్లోనే ఉన్న గొడ్డలిని తీసుకొని కుడికాలు మోకాలు కింది బాగంపై గట్టిగా నరకడంతో కాలు వేరు అయిపోయింది. చేతిపై కూడా నరకడంతో ఆమె అరుపులు పెట్టడంతో దుర్గయ్య బయటకు పారిపోయారు. వెంటనే ఇరుగు పొరుగు వారు ఆమెను హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు. సమాచారం అందుకున్న జోగిపేట సీఐ అనీల్‌కుమార్, పుల్కల్ ఎస్ఐ విశ్వజన్‌లు పోలీస ఫిర్యాదితో గంగోజి పేట గ్రామానికి చేరుకున్నారు. సంఘటన వివరాలను స్థానికుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వీరమణి కుమారుడు కుమ్మరి హరీష్ తన తండ్రి చాలా కాలంగా అక్రమ సంబంధం పేరుతో వేదిస్తున్నాడని చంపేయడానికి ప్రయత్నించాడని తన తండ్రిపై ఫిర్యాదు చేసారు. డ్వాక్రా గ్రూపు డబ్బులు కట్టేందుకే సంగారెడ్డిలోనే ఉంటున్న మా అమ్మ గ్రామానికి వచ్చిందని ఇదే అదనుగా భావించి హత్య చేసేందుకు కుట్ర చేసాడని పోలీసులకు తెలియజేసారు.

### నిందితుడి అరెస్టు, రిమాండ్

కుమారుడు హరీష్ ఫిర్యాదు చేయడంతో బుధవారం నేరస్థుడు కుమ్మరి దుర్గయ్యను తాడ్దాన్ పల్లి గేటు వద్ద ఆదుపులోనికి తీసుకొని విచారించినట్లు ఎస్ఐ విశ్వజన్ తెలిపారు. సంవత్సర కాలం నుంచి సంగారెడ్డిలో నివాసం ఉంటున్నామని, అక్కడ, తన భార్య తనను పట్టించుకోకుండా, నాకు చెప్పకుండానే ఎక్కడెక్కడికో వెళుతుండేదని, వేరే వ్యక్తితో అక్రమ సంబంధము కొనసాగిస్తూన్నదనే అనుమానముతో వచ్చి అడిగితే మా ఇద్దరి మధ్య గొడవ జరిగేదని విచారణలో దుర్గయ్య చెప్పినట్లు తెలిపారు.ఆమె వేరే వ్యక్తితో అక్రమ సంబంధము పెట్టుకున్నదని చంపేయాలనే ఉదేశ్యముతో గొడ్డలితో నరికినట్లు చేసిన నెరమును ఒప్పుకున్నాడని అన్నారు. ప్రస్తుతం వీరమణి అమీర్‌పేటలోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. నేరస్తుడి వద్ద నుంచి గొడ్డలి, రక్తము అంటిన టీ షర్టును స్వాదీన పర్చుకొని నేరస్థుడిని అరెస్టు చేసి రిమాండు నిమిత్తము కోర్టులో హాజరు పరుస్తున్నట్లు. పుల్కల్ Sఎస్ఐ విశ్వజన్ తెలిపారు.







## పైప్‌లైన్ గుంతను పూడ్చిన గ్రామపంచాయతీ పాలకవర్గం

సిరి ఎఫెక్ట్

**గుమ్మడిదల, మే 13 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో చేపట్టిన పైప్‌లైన్ మరియు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యపై “పనులు పూర్తికాక ప్రజలకు కష్టాలు” అనే శీర్షికతో సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనం స్థానిక గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని అప్రమత్తం చేసింది. ఈ కథనానికి స్పందించిన నల్లవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కొరివి రాణి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు బుధవారం రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేశారు. దీంతో రాకపోకలకు ఏర్పడుతున్న అంతరాయం తొలగడంతో పాటు ప్రజలకు ఉపశమనం లభించింది. గ్రామస్థులు స్పందిస్తూ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన సిరి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# తాగునీటి బోరు మోటార్ మరమ్మతు!

## స్పందించిన సర్పంచ్ హిమబిందు శ్రీశైలం

**తూప్రాన్ మే 13 సిరి న్యూస్** పాడైన బోరు మోటార్‌ను బాగు చేయించడంతో గ్రామస్తుల దాహార్తి తీర్చారు. తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి సమస్యపై సిరి దినపత్రికలో ప్రచురించిన కథనానికి గ్రామ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం స్పందించారు. గ్రామంలో కసిర్ వద్ద నెలకొన్న బోరు మోటర్ చెడిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో స్పందించిన సర్పంచ్ తక్షణ చర్యలు చేపట్టి పాడైన బోరు మోటర్ మరమ్మతులు చేయించి నీటిని గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల అవసరాలను వీలైనంత తొందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా ప్రజలకు తాగునీటి కోసం దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని, రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.





తీవ్రమైన నీటి సమస్య

- మరమతులకు నోచుకుని బోరు మోటర్
- నెలలు గడుస్తున్న పట్టించుకోని
- గ్రామ పంచాయతీ కార్యదర్శి

2



సిరి

తీవ్రమైన నీటి సమస్య

- మరమతులకు నోచుకుని బోరు మోటర్
- నెలలు గడుస్తున్న పట్టించుకోని
- గ్రామ పంచాయతీ కార్యదర్శి

తూప్రాన్ మే 6 సిరి న్యూస్ తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో కషీర్ వద్ద ఉన్న బోరు మోటార్ చాలాకాలంగా పాడై ఉన్నప్పటికీ, మరమ్మతులు చేయడం లేదని. దీని కారణంగా గ్రామ ప్రజలకు గృహ అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా, కొన్ని బోర్లు పూర్తిగా పని చేయకపోవడం వల్ల నీటి కొరత తీవ్రంగా పెరిగింది. పలు సార్లు సంబంధిత అధికారులకు నాయకులకు తెలియజేసినా సరైన చర్యలు చేపట్టకపోవడం దేవుడు వరమిచ్చిన పూజారి ఆశీర్వదించదన్నట్టు గ్రామపంచాయతీలో నిధులు ఉన్న సమస్యను పరిష్కరించకపోవడం పట్ల మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పాడైన బోరు మోటార్లను వెంటనే మరమ్మతు చేయించి గ్రామ ప్రజల నీటి అవసరాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నాం లేనియెడల సోమవారం రోజు ప్రజావాణిలో సంబంధిత అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్న గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు

07 May 2026 - Page 2
epaper.siridaily.com




# రామాయంపేట మున్సిపాలిటీలో నిధుల గోల్‌మాల్

## -మున్సిపల్ కమిషనర్, మేనేజర్, అకౌంటెంట్‌ల హస్తం?



- **ఏడాదిలో ఒక కోటి 65 లక్షలు.**
- **మూడు నెలల్లో 30 లక్షలు.**
- **-తప్పుడు బిల్లులతో నిధులు డ్రా**
- **చేసినట్లు చైర్‌పర్సన్ ఆరోపణ**
- **-అధికారులపై విచారణ జరపా**

**లని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు.**

**రామాయంపేట, మే 13 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం కలకలం రేపుతోంది. పాలకవర్గానికి కనీస సమాచారం లేకుండా మున్సిపల్ అధికారులు లక్షలాది రూపాయల నిధులను పక్కదారి పట్టిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజ గుప్తా తో పాటు కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికారుల అవినీతి తీరును వారు ఎండగట్టారు.

### అనుమతి లేకుండా రూ. 15 లక్షలు డ్రా

ఎన్నికల ఖర్చుల పేరుతో జనరల్ ఫండ్ నుండి రూ. 15 లక్షలను పాలకవర్గ అనుమతి లేకుండా, ఎలాంటి తీర్మానం కూడా లేకుండా అధికారులు డ్రా చేశారని చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికల కోసం ప్రత్యేకంగా పదిహేను లక్షల రూపాయల నిధులు కేటాయించినప్పటికీ, అదనపు ఖర్చుల పేరిట ఎటువంటి బిల్లులు లేకుండా, కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా నిధులు వాడుకోవడంపై ఆమె మండిపడ్డారు. గత ఏడాది కూడా సుమారు రూ. ఒక కోటి 65 లక్షల నిధులకు సరైన బిల్లులు లేవని, దీనిపై ప్రశ్నిస్తే అధికారులు బాధ్యతారాహిత్యంగా సమాధానం చెబుతున్నారని ధ్వజమెత్తారు.

### అక్రమాలపై కలెకర్‌కు ఫిర్యాదు


బ్లీచింగ్ పౌడర్, ట్రీ గార్డులు, చెత్త బుట్టల కొనుగోలులో భారీ అక్రమాలు జరిగాయని పాలకవర్గ సభ్యులు తెలిపారు. కేవలం రూ. 30 రూపాయల విలువ చేసే చెత్త బుట్టను రూ. 270గా చూపి బిల్లులు డ్రా చేసుకున్నారని వారు ఆధారాలతో సహా పేర్కొన్నారు. మున్సిపల్ మేనేజర్ రఘువరన్ కమిషనర్ గణేష్ రెడ్డి అకౌంటెంట్ సంతోషి అవలంబిస్తున్న తీరుపై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.


### సస్పెండ్ చేయాలని డిమాండ్

మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డితో పాటు సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకాకుండా, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం నిధుల పైనే కక్కుర్తి పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతికి ప్రధాన కారకురాలు అకౌంటెంట్ సంతోషి అని కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఆరోపించారు. వివిధ రకాల సమస్యలపై ఆఫీసుకు వస్తున్న ప్రజలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేరు మార్పిడి కోసం అన్ని పత్రాలు దాఖలు చేసినప్పటికీ పని జరగడం లేదని, కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, పుట్టి సందీప్, దేవుని రంజిత్, కొక్కు ప్రవీణ్, దాకి శ్యామల, బైరం స్వప్న, కోఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.


### రికార్డులు తారుమారు కాకుండా గదులకు తాళాలు..

సిద్దిపేట నుండి వచ్చిన అధికారులు రామాయంపేట అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రికార్డులు తారు మారు చేయకుండా మున్సిపల్ మేనేజర్, రికార్డు గదులకు తాలం వేసినట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. అధికారులు ప్రజలకు ఎలాంటి పనులు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు














# పసికందులపై ధర కట్టిన దారుణం!

- మెదక్‌లో శిశు అక్రమ అమ్మకాల ముఠా గుట్టురట్టు
- పుట్టిన నాలుగు రోజుల పాపను రూ.3 లక్షలకు విక్రయం చేసిన తల్లిదండ్రులు
- మధ్యవర్తులుగా పనిచేసిన మహిళలు, కార్మికుల ముఠా అరెస్ట్
- 10 మంది నిందితుల్లో 9 మంది జైలుకు... ప్రధాన నిందితుడు పరారీ
- పిల్లలు లేని దంపతులకు రహస్యంగా పాప విక్రయం
- మెదక్‌లో వరుసగా వెలుగుచూస్తున్న శిశు అక్రమ అమ్మకాల ఘటనలు
- పేదరికం, నిరక్షరాస్యతే శిశు విక్రయాలకు కారణమా?
- 'పాపకు ధర' కట్టిన మానవత్వరాహిత్యంపై ఆగ్రహం
- జాన్‌డీయర్ షోరూమ్ వద్దే జరిగిన రహస్య ఒప్పందం
- చట్టాలను పట్టించుకోని శిశు అక్రమ రవాణా నెట్వర్క్‌పై పోలీసుల ఫోకస్
- పిల్లల దత్తతకు చట్టబద్ధ మార్గాలు ఉన్నాయని అధికారుల సూచన
- 'క్రెడిల్' కేంద్రాలపై ప్రజల్లో అవగాహన లేకపోవడమే సమస్య
- పసికందులను అమ్మడం, కొనడం ఘోర నేరమని హెచ్చరిక

**మెదక్ ప్రతినిధి, మే13(సిరి న్యూస్)** మెదక్ జిల్లాలో మరోసారి శిశు అక్రమ అమ్మకాల వ్యవహారం వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. పుట్టిన నాలుగు రోజుల పసిపాపను రూ.3 లక్షలకు విక్రయించిన ఘటనలో పోలీసులు భారీ ముఠాను బట్టబయలు చేశారు. మొత్తం 10 మంది నిందితులు ఉన్న ఈ కేసులో ఇప్పటికే 9 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపగా, ప్రధాన నిందితుడైన భర్త దేవి సింగ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటన మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకోగా, పేదరికం, నిరక్షరాస్యత, చట్టాలపై అవగాహన లేకపోవడం వంటి కారణాలతో ఇలాంటి అమానుష ఘటనలు జరుగుతున్నాయని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగో బిడ్డ పుట్టడంతో మొదలైన విషాదం

కుల్చారం మండలం పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన శిరీష అనే మహిళ ఇటీవల నాలుగో బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పటికే కుటుంబంలో నలుగురు పిల్లలు ఉండటంతో వారిని పోషించడం భారంగా మారిందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పసికందును విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో తమకు పరిచయమున్న మధ్యవర్తులను సంప్రదించగా, వారు పిల్లలు లేని దంపతులను వెతికి భారీ మొత్తానికి ఒప్పందం కుదిర్చినట్లు పోలీసులు గుర్తించారు.

## రూ. 3 లక్షలకు పసిపాప విక్రయం

గజ్వేల్ ప్రాంతానికి చెందిన పిల్లలు లేని దంపతులకు పాపను రూ.3 లక్షలకు అమ్మేందుకు ముఠా బేరం కుదుర్చినట్లు పోలీసులు తెలిపారు.ఏప్రిల్ 1వ తేదీన మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ సమీపంలోని జాన్‌డీర్ షోరూమ్ వద్ద రహస్యంగా పాపను అప్పగించినట్లు దర్యాప్తులో బయటపడింది.ఈ వ్యవహారంలో పలువురు మహిళలు మధ్యవర్తులుగా వ్యవహరించగా, కొందరు డబ్బు లావాదేవీల్లో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం.

## ముఠాలో మహిళలే కీలక పాత్ర

ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో ఎక్కువ మంది మహిళలే ఉండటం గమనార్హం. పేద కుటుంబాలను గుర్తించడం, పిల్లలు లేని దంపతులతో సంప్రదింపులు జరపడం, డబ్బు బేరాలు కుదుర్చడం వంటి వ్యవహారాల్లో మహిళల పాత్ర ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అక్రమ దత్తత వ్యవహారాలకు ప్రత్యేక నెట్వర్క్ పనిచేస్తోందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.



## వారం వ్యవధిలోనే మరో ఘటన

మెదక్ జిల్లాలో ఇటీవల ఇలాంటి ఘటనలు వరుసగా వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోంది. వారం రోజుల క్రితమే మెదక్ పట్టణంలోని లైఫ్ కేర్ హాస్పిటల్ లో ఆసుపత్రిలో శిశు అక్రమ విక్రయానికి సంబంధించిన ఘటన బయటపడగా, హవేలీ ఘనపూర్ మండల పరిధిలో కూడా ఇలాంటి సంఘటన జరిగినట్లు సమాచారం.దీంతో జిల్లాలో శిశు అక్రమ రవాణా ముఠాలు పనిచేస్తున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## పేదరికమేనా కారణం?

రోజువారీ కూలి పనులపై ఆధారపడే కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉండటంతో కొందరు ఇలాంటి దారుణ నిర్ణయాలకు పాల్పడుతున్నారని అధికారులు చెబుతున్నారు. నిరక్షరాస్యత, చట్టాలపై అవగాహన లేకపోవడం, మధ్యవర్తుల మాయ మాటలు కూడా ఈ ఘటనలకు కారణమవుతున్నాయని పేర్కొంటున్నారు. "పిల్లలను పెంచలేమనే కారణంతో అమ్మేయడం చట్టపరంగానే కాకుండా నవత్వానికీ విరుద్ధం" అని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## దత్తతకు చట్టబద్ధ మార్గాలున్నాయి

పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా ప్రభుత్వ ప్రక్రియ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు.కలెక్టర్ కార్యాలయం ద్వారా అధికారికంగా దత్తత ప్రక్రియ నిర్వహించబడుతుందని, అక్రమ మార్గాల్లో పిల్లలను కొనుగోలు చేయడం తీవ్రమైన నేరమని హెచ్చరిస్తున్నారు.

## మెదక్ ఎంసిహెచ్‌లో 'క్రెడిల్' కేంద్రం

పిల్లలను పోషించే ఆర్థిక స్థోమత లేని వారు, అనాథ శిశువులు, ఇతర కారణాలతో పిల్లలను పెంచలేని కుటుంబాల కోసం మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో 'క్రెడిల్' వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.అలాంటి పిల్లలను అక్కడ అప్పగిస్తే ప్రభుత్వం చట్టబద్ధంగా అర్హులైన వారికి దత్తత ఇస్తుందని పేర్కొన్నారు.

## శిశువులను అమ్మడం, కొనడం నేరం

పసిపిల్లలను అమ్మడం, కొనడం రెండూ చట్టరీత్యా తీవ్రమైన నేరాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.శిశు అక్రమ రవాణా, అనధికార దత్తత వ్యవహారాల్లో పాల్గొన్న వారిపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా శిశువుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# అండదండలు ఎవరివి!?

## ఆరోపణలు ఎన్నో.. చర్యలు శూన్యం

- తెల్లాపూర్ డివిజన్ టౌన్ ప్లానింగ్‌లో మళ్లీ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై చర్చ
- ఎన్ని ఆరోపణలు వచ్చినా అదే విభాగంలో కొనసాగుతున్న సిబ్బంది
- అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు
- అధికారిక వ్యవస్థను పక్కన పెట్టి వ్యవహారాలు నడుస్తున్నాయా..?
- పర్మిషన్ వ్యవహారాలపై తీవ్ర చర్చ

(రేపటి సంచికలో మరో కథనం...)

**రామచంద్రపురం, మే 13 (సిరిన్యూస్):** తెల్లాపూర్ డివిజన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో మున్సిపాలిటీగా ఉన్న సమయంలో వీరిపై అనేక ఆరోపణలు రావడంతో జిల్లా స్థాయి అధికారి కొందరిని ఇతర విభాగాలకు బదిలీ చేసినప్పటికీ, తమ పలుకుబడితో మళ్లీ టౌన్ ప్లానింగ్ విభాగంలోనే కొనసాగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ఆరోపణలు వచ్చినా వీరు ఎందుకు అదే విభాగంలో కొనసాగుతున్నారు..? అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? అన్న ప్రశ్నలు ఇప్పుడు కార్యాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. కొందరు ప్రభావశీలుల అండదండలతోనే వీరు వ్యవస్థలో కొనసాగుతున్నారన్న చర్చ కూడా జరుగుతోంది.

### అమ్యామ్యాలు...విహార యాత్రలు...

గతంలో మున్సిపాలిటీగా ఉన్న సమయంలో కొందరు అధికారులు వీరిని విహార యాత్రలకు తీసుకెళ్లారన్న విషయం కూడా కార్యాలయ వర్గాల్లో చర్చకు దారితీసింది. దీంతో కొందరు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉన్న పలుకుబడి, సంబంధాలపై మరిన్ని సందేహాలు తలెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో అసలు అధికారులు ఎవరు..? ఔట్‌సోర్సింగ్ సిబ్బందేనా..? అన్న చర్చ కూడా ఇప్పుడు కార్యాలయ వర్గాల్లో వినిపిస్తోంది. ఫైళ్ల కదలికలు, పర్మిషన్ ప్రక్రియలు, లాగిన్ వినియోగంపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు వ్యక్తులు అధికారుల ప్రమేయం లేకుండానే వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల విభాగంలో పర్మిషన్ల జారీ అసాధారణంగా పెరిగిందన్న చర్చ కూడా జరుగుతోంది. ముఖ్యంగా సంబంధిత ఉన్నతాధికారి అందుబాటులో లేని సమయంలో పెద్ద సంఖ్యలో ఫైళ్లు క్లియర్ అయ్యాయన్న ప్రచారం మరిన్ని సందేహాలకు తావిస్తోంది. అంతేకాకుండా, పర్మిషన్ ప్రక్రియలో అనధికార జోక్యం జరిగిందన్న ఆరోపణలు కూడా కార్యాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. కొంతమంది సిబ్బంది ఆర్థిక లావాదేవీల విషయంలో ఇటీవల అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా కార్యాలయ వర్గాల్లో సాగుతోంది. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

